సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 315 పేజీలు: 6 బుధవారం 2-4-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..
అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.
ఎడిటర్. 89193 45606

# నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు

**బిల్లును ఆమోదింపజేసుకోవాలని పట్టుదలతో ఉన్న కేంద్రం**


**తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విపక్ష 'ఇండియా' కూటమి**

**బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తామన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ**

న్యూఢిల్లీ: కీలకమైన వక్ఫ్(సవరణ) బిల్లుపై బుధవారం లోక్‌సభలో చర్చ జరుగనుంది. బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా, విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ వాదనలు సమర్థంగా వినిపించేందుకు ఇరుపక్షాలూ సిద్ధమయ్యాయి. మధ్యాహ్నం 12 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే



2లో



# అసత్య ప్రచారం గట్టిగా తిప్పి కొట్టాలి

**మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి మంతనాలు**


**హెచ్‌సీయూ భూముల వివాదంపై చర్చ**

**ఆ భూములకు ఎలాంటి చట్టబద్ధత కల్పించలేదన్న రేవంత్!**

# వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే

- అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి
- యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు
- యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు
- కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి
- బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి
- వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు

హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై



2లో



# ప్రజలే ఫస్ట్.. ఆ తర్వాతే మిగిలినవన్నీ

- పంపిణీ తొలిరోజే 98 శాతం మందికి లబ్ధి
- 2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యం
- తలసరి ఆదాయం 5.2 లక్షలకు చేరుస్తా
- పీ4ను విమర్శిస్తే సహించేది లేదు
- జూన్ చివరికల్లా భారీగా టీచర్ పోస్టుల భర్తీ
- సంకల్పమున్నా ఒక్క రోజులో అన్నీకావు
- బాపట్ల జిల్లా కొత్తగొల్లపాలెంలో పింఛన్ల పంపిణీ,
- పీ 4 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించేవరకు విశ్రమించను: సీఎం

పర్చూరు:"గతంలో బటన్లు నొక్కి దానినే ఘనతగా చెప్పుకొనేవారు. ఆ బటన్లేవీ మేం ఇప్పుడు ఇస్తున్న పింఛన్లకు సరితూగవు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెలలో మొదటి తేదీనే ఇంటింటికి వెళ్లి 98 శాతం పింఛన్లు పంపిణీ చేయగలుగుతున్నామని, ఇందుకు అ?ధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. మళ్లీ రాష్ట్రాన్ని పునర్నిర్మించే వరకు విశ్రమించేది లేదని స్పష్టంచేశారు. మంగళవారం బాపట్ల జిల్లా చినగంజాం మండల పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలోను, పీ 4 లబ్ధిదారులతో జరిగిన కార్యక్రమంలోను పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో స్థానికులతో సీఎం మాట్లాడారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి ఆయన మాట్లాడారు. 'నేను అమరావతిలో ఏసీ రూంలో కూర్చుంటే నేతలు కూడా బద్ధకిస్తారు. అందుకే నేనే ముందుండి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నాను. సైన్యాధిపతి ముందుంటేనే విజయం వరిస్తుంది." అని వ్యాఖ్యానించారు. పింఛన్ల పంపిణీకి కొత్తగొల్లపాలెం గ్రామాన్ని ఎంచుకోవడానికి కారణం ఉందని తెలిపారు. "ఈ గ్రామంలో ప్రతి ఎన్నికల్లోనూ టీడీపీయే గెలిచింది. మొత్తం జనాభాలో 95 శాతం యాదవ సామాజిక వర్గం ఉంది. వీరు మా పార్టీకి ఆది నుంచీ అండగా ఉంటున్నారు.

2లో

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డు

**కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి:ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి

- మిగతా 2వ పేజీలో



# ఏనుగు-డ్రాగన్ 'ట్యాంగో' చేయాలి

**భారత్-చైనా కలిసికట్టుగా పనిచేయాలి**

**చైనా అధినేత జిన్‌పింగ్ పిలుపు**

**భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలకు 75 ఏళ్లు**

బీజింగ్: భారత్, చైనా దేశాలు కలిసికట్టుగా పని చేయాలని చైనా అధినేత జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి లక్ష్యాల సాధనకు మనమంతా చేతులు కలపాలని సూచించారు. ప్రాథమిక ప్రయోజనాల పరిరక్షణ కోసం ఏనుగు%-%డ్రాగన్ కలిసి 'ట్యాంగో'డ్యాన్స్ చేయాలని ఆకాంక్షించారు. భారత్%-%చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏళ్లవుతున్న సందర్భంగా భారత్‌కు ఆయన మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు దేశాల నడుమ

# బీజేపీ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత

**75 ఏళ్లు దాటినవారు పదవులనుంచి తప్పుకోవాలని ఒత్తిళ్లు**

**కేంద్రంలో మళ్లీ ఏర్పడేవి సంకీర్ణ ప్రభుత్వాలే.. మనమే కీలకం**

**రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే వరంగల్‌లో భారీసభ**

**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్**

2లో



హైదరాబాద్: 'కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అన్ని రంగాల్లోనూ బీజేపీ విఫలం కావడంతోపాటు ఆ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు. బీజేపీలో 75 ఏళ్లు దాటినవారు అధికారిక పదవుల నుంచి తప్పుకోవాలంటూ ఆ పార్టీలో ఒత్తిళ్లు వస్తున్నాయి. దీంతో బీజేపీ నాయకత్వం అనేక ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటోంది. రాబోయే రోజుల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు మాత్రమే ఏర్పడతాయి. సంకీర్ణ

# ప్రజలే ఫస్ట్.. ఆ తర్వాతే మిగిలినవన్నీ

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఈ గ్రామాన్ని ఎంచుకున్నా. నాకు ప్రజలే ముందు...ఆ తర్వాతే మిగిలినవన్నీ" అని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీలో భాగంలో దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి, వితంతువు బత్తుల జాలమ్మ ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించారు. అనంతరం గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించిన పెద్దగొల్ల పూజారి ఆశీస్సులు తీసుకున్నారు. ఊరి స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. "పింఛన్లు అందించడానికి గ్రామంలో ఇద్దరి ఇళ్లకు వెళ్లా. వారిలో ఒకరు మంచంలో ఉన్నారు. మరొకరు కుటుంబానికి ఆధారమైన పెద్ద దిక్కును కోల్పోయారు. వారి కష్టాలు కదిలించాయి. వెంటనే ప్రభుత్వం వైపు నుంచి వారికి అందే అన్ని పథకాలను వెంటనే ఇవ్వాలని ఆదేశించా. ఆ కుటుంబాలకు పింఛనే ఆధారం. మానవత్వంతో ఆలోచించి పింఛన్ సొమ్ము పెంపు నిర్ణయాన్ని తీసుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి పెరిగిన పింఛన్లు అందుతున్నాయి. పేదరిక నిర్మూలనలో భాగంగానే పింఛన్ సొమ్మును పెంచి అందిస్తున్నాం. పేదలను అన్నివిధాల పైకి తేవడమే లక్ష్యంగా పీ4కు రూపకల్పన చేశాం. సంకల్పంతో, నిండు మనసుతో ఆ కార్యక్రమాన్ని తీసుకున్నాం. దానిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తే సహించేది లేదు. కళ్లుంటే చూడండి. మనసుతో ప్రభుత్వం చేస్తున్న మంచి గురించి ఆలోచించండి. అంతేగానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామంటే కుదరదు. చేతనైతే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కండి. అంతేగానీ రాళ్లు వేసే పనిచేసి పేదల ఎదుగుదలకు అడ్డు రావద్దు." "అమరావతికి పునర్ వైభవం తెస్తాం. 2027 కల్లా పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేపడతాం. గత ప్రభుత్వం దివాలా తీయించిన విశాఖ ఉక్కును గాడినపెట్టాం. విశాఖకు రైల్వే జోన్ సాధించాం. రోడ్ల మీద గుంతలు పూడ్చాం. డీఎస్సీ ద్వారా జూన్ నెలాఖరులోగా పెద్దఎత్తున టీచర్ పోస్టులను భర్తీచేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేశాం. మంచి సంకల్పంతో పీ4 కార్యక్రమం చేస్తున్నాం. సమాజంలో టాప్‌లో ఉన్న పది శాతం మంది, దిగువన ఉన్న 20 శాతం మందిని సామాజిక బాధ్యతగా పైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం. 2029 నాటికి జీరో పావర్టీ రాష్ట్రాన్ని చూడాలన్నదే నా లక్ష్యం" అని చంద్రబాబు తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రజావేదికలో మాట్లాడుతుండగా, దూరం నుంచి ఒకరిద్దరు గొడవకు ప్రయత్నించారు. ఆ అల్లరి మూకపై సీఎం తీవ్ర స్వరంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీ సమస్య ఏమిటో చెప్పండి. నేను వింటాను. కానీ, రాజకీయ పార్టీల ప్రోద్బలంతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే సహించను. 43 ఏళ్ల రాజకీయ అనుభవం నాది. ఆవలిస్తే పేగులు లెక్కబెడతా" అంటూ వారిని హెచ్చరించారు. కాగా, కొత్తగొల్లపాలెం గ్రామంలో పింఛన్లు అందించే కార్యక్రమంలో చంద్రబాబు గతానికి కంటే భిన్నంగా కనిపించారు. రోడ్డు వెంబటి నిలుచుని వినతులు ఇవ్వబోయిన వారిని "అందరూ ప్రజావేదిక వద్దకు మీటింగ్‌కు రండి. అక్కడ మాట్లాడుకుందాం' అని తెలిపారు. ప్రజావేదికలో బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథిని గ్రామస్థులకు చంద్రబాబు పరిచయం చేశారు. "ఈయనది కూడా మీ కులమే (యాదవులు). కష్టపడి పైకొచ్చి ఈ స్థాయిలో ఉన్నారు. మీరంతా ఇలాగే ఎదగాలి" అన్నారు. ఆర్థిక పటిష్ఠత ఉన్నవారు పీ4 కార్యక్రమానికి సహకరిస్తే రాష్ట్రమే బంగారు కుటుంబం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో 10 బంగారు కుటుంబాలను (పేద కుటుంబాలు), ఇద్దరు మార్గదర్శకులను (సంపన్నులు) ప్రజావేదికకు ఆయన పరిచయం చేశారు. చినగంజాం మండలం గొనసపూడి గ్రామానికి చెందిన లీడింగ్ ఫార్మ సూటికల్ కంపెనీ యజమాని విక్రమ్ నారాయణరావు, పర్చూరు మండల పరిధిలోని ఇంకొల్లు గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త వసంత శ్రీనివాసరావులు మార్గదర్శకులుగా ముందుకువచ్చారు. కొత్తగొల్లపాలెంలో 10 కుటుంబాలను ఆదుకునేందుకు వారు సుముఖత చూపారు. కొత్తగొల్లపాలెంకు చెందిన బంగారు కుటుంబ మహిళ అంకమ్మ భర్త చనిపోయాడు. కుమారుడు గణేశ్‌ను పెట్టుకుని జీవిస్తున్నానని ఆమె తెలపగా, గణేశ్‌ను వేదికపైకి సీఎం పిలిపించారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నావని అడగ్గా, గణేస్ సాఫ్ట్‌వేర్ అని చెప్పారు. గణేశ్‌ను 'మార్గదర్శకులు' ఆ రంగంలో తీర్చిదిద్దుతారని సీఎం అన్నారు. కాగా, పీ4 అర్హత కలిగిన పది కుటుంబాల్లో నలుగురు సభలో కనిపించకపోవడంతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ వెంకటమురళిపై సీఎం చిరుకోపం ప్రదర్శించారు. హార్డ్‌గా కాదు, స్మార్ట్‌గా పని చేయాలని సూచించారు.

# బీజేపీ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో మనం కీలకంగా మారుతాం'అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 20 మంది ముఖ్య నేతలతో మంగళవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఉదయం 11.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లపై చర్చించారు. దేశ, రాష్ట్ర రాజకీయ స్థితిగతులపైనా కేసీఆర్ ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

**కాంగ్రెస్‌కు తగినంత సమయం ఇచ్చాం**

'రాష్ట్రంలో అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రజలు వందశాతం ప్రభుత్వ పనితీరుపై పూర్తి అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాదిన్నరగా తగినంత సమయం ఇచ్చాం. ప్రభుత్వాన్ని ఎండగట్టి, హామీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారీ బహిరంగసభ నిర్వహించడమే సరైన మార్గం. అందుకే వరంగల్‌లో జరిగే బహిరంగసభను విజయవంతం చేసేందుకు పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో కదలాలి. తెలంగాణ సోయి మనకు ఉన్నా ఏమరుపాటుతనంతోనే ఓటమి పాలయ్యాం. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా, ప్రజలకు చేరువయ్యేందుకు మనం కృషి చేయాలి'అని కేసీఆర్ పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ కేంద్రంగా దిశానిర్దేశం

వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి నియోజకవర్గాల వారీగా జనం, వాహనాల సమీకరణపై పలు సూచనలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి నుంచి రెండు లక్షల మంది జనసమీకరణ లక్ష్యంగా నిర్దేశించినట్టు సమాచారం. బుధవారం నుంచి జిల్లాల వారీగా ముఖ్య నేతలతో బహిరంగసభ సన్నాహాలపై కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో సమీక్షిస్తారు. బుధవారం ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లా నేతల సమావేశం జరుగుతుంది. కేసీఆర్ వరుస సమీక్షల నేపథ్యంలో కేటీఆర్ జిల్లాల వారీగా బహిరంగసభ సన్నాహక సమావేశాలు రద్దయ్యే అవకాశమున్నట్టు తెలిసింది. వరంగల్ సభ నిర్వహణ సమన్వయ బాధ్యతలను ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీనేత గ్యాదరి బాలమల్లుకు అప్పగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేతలు జన సమీకరణపై దృష్టి పెట్టాల్సిందిగా కేసీఆర్ ఆదేశించారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు, అన్ని స్థాయిల్లో పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు షెడ్యూలు విడుదల చేస్తామని కేసీఆర్ స్పష్టత ఇచ్చారు.

# నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

వక్ఫ్(సవరణ బిల్లు)ను లోక్‌సభలో ప్రవేశపెడతానని మైనార్టీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.దబిల్లుపై చర్చ అనంతరం ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. బిల్లుపై చర్చ కోసం ఉభయ సభల్లో ఎనిమిది గంటల చొప్పున సమయం కేటాయించాలని నిర్ణయించారు. అధికార ఎన్డీయేలోని కొన్ని భాగస్వామ్య పక్షాలు వక్ఫ్(సవరణ) బిల్లులో సవరణలు సూచిస్తున్నాయి. బిల్లును జేపీసీ ఇప్పటికే క్షుణ్ణంగా పరిశీలించిందని, సవరణలు అవసరం లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. బిల్లు కచ్చితంగా ఆమోదం పొందుతుందని సీనియర్ బీజేపీ నేత ఒకరు ధీమా వ్యక్తంచేశారు. ఎన్డీయేలో బీజేపీ తర్వాత పెద్ద పార్టీలైన తెలుగుదేశం, జేడీ(యూ) తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. బుధవారం సభ్యులంతా హాజరుకావాలని ఆదేశించాయి. బిల్లుకు మద్దతు పలకాలని ఆ రెండు పార్టీలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇతర పార్టీలు సైతం తమ ఎంపీలకు విప్‌లు జారీ చేశాయి. వక్ఫ్ (సవరణ) బిల్లును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దేశంలో మైనార్టీల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ రాజ్యాంగ వ్యతిరేక బిల్లును అంగీకరించే ప్రసక్తే లేదని ఇప్పటికే పలుమార్లు తేల్చిచెప్పమంది. పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లుకు వ్యతిరేకంగా తాము ఓటు వేయనున్నట్లు పార్టీ ఎంపీలు చెబుతున్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లు లోక్‌సభ ముందుకు రానున్న నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా ఆధ్వర్యంలో బీఏసీ సమావేశం జరిగింది. విపక్షాలు సహా వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. బిల్లుపై ఎనిమిది గంటలపాటు చర్చ చేపట్టాలన్న ప్రతిపాదనకు వారు అంగీకరించారు. అయితే, ఈ బిల్లు విషయంలో మోదీ ప్రభుత్వం తమ గొంతును అణచివేస్తోందని ఆరోపిస్తూ బీఏసీ సమావేశం నుంచి విపక్ష నేతలు వాకౌట్ చేశారు. దీన్నిబట్టి చూస్తే బుధవారం లోక్‌సభలో వాడీవేడీగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. బిల్లును ఎలాగైనా అడ్డుకోవాలన్న లక్ష్యంతో విపక్ష 'ఇండియా' కూటమి నేతలు ఉమ్మడి వ్యూహం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. 'ఇండియా' కూటమి నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రాంగోపాల్ యాదవ్, సుప్రియా సూలే, కల్యాణ్ బెనర్జీ, సంజయ్ సింగ్. టి.ఆర్.బాలు, తిరుచ్చి శివ, కనిమొళి, మనోజ్‌కుమార్ ఝా తదితరులు మంగళవారం సమావేశమయ్యారు. ఉమ్మడి వ్యూహంపై చర్చించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను అణచివేయడానికే వక్ఫ్(సవరణ) బిల్లును మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు.

# ఏనుగు-డ్రాగన్ 'ట్యాంగో' చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జిన్‌పింగ్ ఒక సందేశం పంపించారు. భారత్, చైనాలు ప్రాచీన నాగరికతలు కలిగిన దేశాలని గుర్తుచేశారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద దేశాలుగా, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యదేశాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునీకరణ ప్రయత్నాల్లో ఇరుదేశాలూ ఇప్పుడు కీలకమైన దశలో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు జిన్‌పింగ్ 'ఎక్స్'లో పోస్టుచేశారు. వ్యూహాత్మక పరస్పర విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవడానికి, భారత్%-%చైనా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడానికి భారత్‌లో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కీలక రంగాల్లో పరస్పర సహకారం మరింత వృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. జిన్‌పింగ్ సందేశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిస్పందించారు. స్థిరమైన సేన్‌హ సంబంధాలు, ద్వైపాక్షిక భాగస్వామ్యం మన రెండు దేశాలతోపాటు మొత్తం ప్రపంచానికి మేలు చేస్తాయని వివరించారు. భారత్%-%చైనా సంబంధాలను మరింత ఉన్నత స్థానానికి చేర్చడానికి ఈ సందర్భాన్ని ఒక అవకాశంగా ఉపయోగించాలని పేర్కొన్నారు. మరోవైపు చైనా ప్రధాని లీ ఖెకియాంగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ సైత పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# సమసిన హెచ్‌సీఏ వివాదం!

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య వివాదం సద్దుమణిగింది. సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు హెచ్చరికల నేపథ్యంలో ఇరు వర్గాలు రాజీకి వచ్చాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగగా.. సాయంత్రానికి సీన్ మారిపోయింది. హెచ్‌సీఏ పెద్దలు, సన్ రైజర్స్ ప్రతినిధుల మధ్య పలు ధపాలు చర్చలు జరిగాయి. నిబంధనల ప్రకారమే కాంప్లిమెంటరీ పాసులు ఇస్తామని, అదనంగా ఒక్క పాస్ కూడా ఇవ్వబోమని ఎస్ఆర్‌హెచ్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పడంతో.. హెచ్‌సీఏ అపెక్స్ కమిటీ దానికే అంగీకరించింది. ఈ మేరకు ఇరువురు కలిసి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ మధ్య గతంలో జరిగిన త్రైపాక్షిక ఒప్పందం మేరకు పనిచేసేందుకు ఇరువర్గాలు అంగీకరించినట్లు పేర్కొన్నారు. పాత ఒప్పందం ప్రకారమే.. స్టేడియం సీటింగ్ సామర్థ్యంలో పదిశాతం కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. ఇక ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్‌హెచ్‌కు పూర్తిగా సహకరిస్తామని హెచ్‌సీఏ స్పష్టమైన హామీ ఇచ్చింది. దీంతో వివాదాలన్నీ ముగిశాయని హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. హెచ్‌సీఏ కార్యదర్శి ఆర్.దేవరాజ్ నేతృత్వంలో జరిగిన చర్చల్లో ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు కిరణ్, శరవణన్, రోహిత్ పాల్గొని వివాదానికి ముగింపు పలికారు.

**ఉదయమే రంగంలోకి విజిలెన్స్..**

హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మధ్య వివాదంపై విచారణ జరపాలన్న సీఎం రేవంత్ ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు మంగళవారం ఉదయమే రంగంలోకి దిగారు. విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ రూరల్ విభాగం విజిలెన్స్ అధికారులు అదనపు ఎస్పీ పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో ఉప్పల్‌లోని క్రికెట్ స్టేడియానికి వెళ్లారు. అక్కడి హెచ్‌సీఏ కార్యాలయంలో విచారణ జరిపారు. హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మధ్య జరిగిన ఒప్పందాలేంటి? వారి మధ్య చోటుచేసుకున్న ఈ%-%మెయిల్ సంభాషణలేంటి? కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల విషయంలో ఏం జరిగింది? అనే విషయాలపై విజిలెన్స్ అధికారులు ఆరా తీశారు. సీఎస్ఆర్ నిధుల కింద రూ.10 కోట్లను స్టేడియం అభివృద్ధికి ఇస్తామన్న ఎస్ఆర్‌హెచ్.. ఆ నిధులను ఇవ వ్వకుండా స్టేడియానికి రంగులు వేయించడానికి ఖర్చు చేసినట్లు చెబుతోందని హెచ్‌సీఏ ప్రతినిధులు ఆరోపించిన విషయం తెలిసిందే. దీంతోపాటు కాంప్లిమెంటరీ పాసుల విషయంలో వచ్చిన ఆరోపణలపైనా విజెలెన్స్ బృందం విచారణ జరిపింది. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లకు సంబంధించి సీటింగ్ కెపాసిటీలో పదిశాతం వాటా ప్రకారం 3900 పాసులను హెచ్‌సీఏకు ఇచ్చేందుకు తాము అంగీకరించగా.. మరో 3900 పాసులు కావాలంటూ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు కోరినట్లు ఎస్ఆర్‌హెచ్ చెబుతుండడం తెలిసిందే. అయితే వాటిని డబ్బులిచ్చి కొంటామని చెప్పినట్లు హెచ్‌సీఏ పేర్కొంది.




# అసత్య ప్రచారం గట్టిగా తిప్పి కొట్టాలి

హైదరాబాద్: యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ) భూములకు సంబంధించిన వివాదం నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుబాటులో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలతో సమావేశమయ్యారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో జరిగిన ఈ భేటీలో యూనివర్సిటీ భూములు, పూర్వాపరాలపై చర్చించారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలని సూచించారు. హెచ్‌సీయూకు 1975లో భూమి కేటాయించినా.. అప్పటి నుంచి ఇప్పటివరకు యూని వర్సిటీకి ఎలాంటి చట్టబద్ధత కల్పించలేదని వివరించినట్లు సమాచారం. వాస్తవానికి 2,300 ఎకరాలు యూనివర్సిటీకి కేటాయించినా.. వివిధ దశల్లో ప్రభుత్వ అవసరాల కోసం భూమిని తీసుకుంటూ వచ్చినట్టుగా చెప్పారని తెలిసింది. ప్రస్తుతం యూనివర్సిటీ పరిధిలో ఉన్న 1,500కు పైగా ఎకరాలపై యూనివర్సిటీకి హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకుందామని అన్నట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అభివృద్ధి చేయాలనుకుంటున్న 400 ఎకరాల్లోనూ.. యూనివర్సిటీ విద్యార్థులు, పర్యా వరణవేత్తల మనోభావాలు దెబ్బతినకుండా సహజ సిద్ధ శిలా సంపద లేదా చెరువులను కాపాడుదామని ఆ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబులను కోరినట్లు తెలిసింది. వీరి ప్రతిపాదనతో ముఖ్యమంత్రి కూడా ఏకీభవిస్తూ.. వాటిని ఎట్టిపరిస్థితు ల్లోనూ పరిరక్షించాల్సిందేనని స్పష్టం చేసినట్లు చెబుతు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమా నికీ ఏదో విధంగా అడ్డుపుల్లలు వేయడమే పనిగా విపక్షాలు పెట్టుకున్నాయని, ఇప్పుడు కూడా విద్యార్థులను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైనట్టు తెలిసింది. కాగా ఆ భూములు పూర్తిగా ప్రభుత్వానివేనని, అందులో ఎలాంటి వివాదం లేదని సుప్రీంకోర్టు కూడా తీర్పునిచ్చిన అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పినట్లు తెలిసింది.

# ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్, జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
బుధవారం 2-4-2025





# పొన్నలూరులో 90% పెన్షన్ల పంపిణీ

## మండల ప్రత్యేక అధికారిని వరలక్ష్మి

పొన్నలూరు అస్త్రం ప్రతినిధి : మండలంలో 90% పెన్షన్ల పంపిణీ జరిగిందని మండల ప్రత్యేక అధికారిని వరలక్ష్మి తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం పరిశీలించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూపొన్నలూరు సచివాలయంపరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమములో ఒంగోలు ఇరిగేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ పాల్గొని పరిశీలించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యెంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపిణీ కార్యక్రమములో ఇప్పటి వరకు పొన్నలూరు మండలం లో మొదటి రోజు 86.16%.6071 పెన్షన్ లబ్ధిదారులకు కాను 5352 లబ్ధిదారుణకి పంపిణీ చేయటం జరిగిందన్నారు.సచివాలయం సిబ్బంధి పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గౌరవప్రధముగా పంపిణి చేస్తున్నారనీ, ప్రతి ఒక్క లబ్దిదారునకి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని తెలిపారు. సాయంత్రము కూడా పోలం పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేసి 97% పూర్తి చేయమని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో డా పి సుజాత,. పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు , ఎంపీపీ ఎం జె రవికుమార్. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ సెక్షన్ అధికారి ఎస్ కొండ ,పంచాయతీ కార్యదర్శులు ఎమ్.నారాయణ , డబ్ల్యూ ఈ ఎస్ బ్రహ్మేశ్వర రావు , శ్రీలేఖ డి ఎ పొన్నలూరు,మహిళా పోలీసులు కే శ్రీవాణి, సచివాలయం సిబ్బంధి పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య కార్మికులకు పర్మినెంట్ చేయాలంటూ ఆందోళన

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : ఆప్కా స్ రద్దు చేస్తే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమ్మె ఒప్పంద అమలు చేయాలని చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ &ఎంప్లాయిస్ యూనియన్ citu ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ నుండి బస్టాండ్ సెంటర్ నిరసన ప్రదర్శన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నాయకులుపూసపాటి వెంకట్రావు, పీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సి ఓ ఎస్ రద్దు చేసి కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు, దళారీ వ్యవస్థలకు అప్పజెప్పడం ద్వారా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్మికులందరిని పర్మినెంట్ చేసి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు గత సమ్మె కాలంలో ఒప్పందాలను ఇంతవరకు అమలు చేయలేదని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ,నాయకులు పి కోటేశ్వరరావు, ఆంధ్ర పిచ్చయ్య, గోవిందు, బి ఏడుకొండలు కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పరిశీ లించిన ఎమ్మెల్యేబి ఎన్ వి కుమార్



నాగులుప్పలపాడు అస్త్రం ప్రతినిధి : నాగులుప్పలపాడు మండలం చేకూరపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ దారులకి 4000 వేల రూపాయలు అందచేసి అనంతరం గ్రామంలో సీసీ రోడ్డులను తారు రోడ్డును సైడ్ డ్రైన్స్ లను పరిశీలించిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి ,మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్ ,క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయిబాబా , కాకర్ల లక్ష్మి వరప్రసాద్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు , గ్రామ పార్టీ అధ్యక్షులు కరణం మోహన్ రావు యూనిట్ ఇంచార్జి నెప్పలి శివకృష్ణ,భాస్కర్ ,శివ శంకరావు , సిహెచ్. త్రిమూర్తి, పైనం సురేష్ , పైనం జార్జి ,రాజు మెట్టు సుబ్బయ్య నాయుడు , స్వర్ణ కిషోర్ పాల్గొన్నారు.

# తిరుమలనాధ స్వామి ఆలయం నకు మైక్ సెట్ సౌండ్ బాక్స్ బహుకరణ



చంద్రశేఖరపురం, అస్త్రం, ఏప్రిల్ 1: చంద్ర శేఖర పురం మండలం అయ్యాలూరివారి పల్లి గ్రామం పంచాయతీ పరిధిలో గల దివ్య క్షేత్రం శ్రీదేవీ భూదేవి సమేత తిరుమల నాద స్వామి వారి ఆలయంనకు హైందవసాంప్రదాయంలో నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్ర మాసం సందర్భంగా గుంతచెన్నంపల్లి గ్రామంనకు చెందిన తోట శ్రీరాములు ధర్మ పత్ని రమణమ్మ కుమారుడు తోట రమేష్ ధర్మ పత్ని వెంకట కుమారి కుటుంబ సభ్యులు సుమారు రూ.20,000/- విలువ చేసే మైక్ సెట్ సౌండ్ బాక్స్ ను తిరుమలనాధ స్వామి సేవకుడు రామమూర్తి కి అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి లీలలు అనంతం రాష్ట్రలో ఉన్న అన్ని జిల్లాల్లో నుండి భక్తులు స్వామివారి సన్నిధికి వచ్చి స్వామివారిని దర్శించుకుని దేవస్థానమునకు అవసరమైన సామాగ్రిని అందజేస్తున్న దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇంజినీర్ పాండియన్,మనోజ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణకు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మత్తులు





సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి: జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకు సంతనూతలపాడు మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాగా దెబ్బతిన్న రహదారులకు ముమ్మర మరమ్మత్తులు కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం మరింత ప్రమాదకరంగా మారిన సంతనూతలపాడు మండలం ఏండ్లూర్ డొంక సమీపాన గల వంతెన ప్రాంతంలో బాగా దెబ్బతిన్న రహదారి లో సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టారు. అదేవిధంగా సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద కూడా ఈ మరమ్మత్తులు కార్యక్రమాన్ని చేపట్టారు. దెబ్బతిన్న ఈ ప్రాంతం నేడు మరింత ప్రమాదకరంగా మారినది. పలు పర్యాయములు దెబ్బతిన్న ఈ వంతెన వద్ద పలు ప్రమాదాలు చోటు చేసుకున్నవి. సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో దెబ్బతిన్న ఈ వంతెన ప్రాంతంలో ముమ్మరంగా మరమ్మత్తులు చేపట్టడం ద్వారా ప్రమాదాలు నుండి వాహనదారులు ఊపిరి పీల్చుకోగలరు. దీనిపట్ల స్వచ్ఛందంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ముమ్మర మరమ్మత్తులు చేపట్టడంపై పలువురు వాహనదారులు పోలీస్ శాఖను అభినందిస్తున్నారు. ఇటీవల సంతనూతలపాడు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, పార్క్ ప్రాంతం వద్దగల స్పీడ్ బ్రేకర్ రెండు వైపులా రహదారి బాగా దెబ్బ తినడంతో సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ముమ్మర మరమ్మత్తులు కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛందంగా ఒంగోలు- కర్నూలు రహదారిలో గల మరింతగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సంతనూతలపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర మరమ్మతులు కార్యక్రమాలను చేపట్టడం పట్ల పలువురు వాహనదారులు, ప్రజలు పోలీస్ శాఖ ను ప్రశంసిస్తున్నారు.

# నూతన ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో నూతన ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గొర్లి గణేష్ మంగళవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని మాస్టారు అనే పేరు గల చెరువు పూడికతో నిండిపోయింది, ఈ చెరువు దిగువున ఆయకట్టు అధికంగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని సర్పంచ్ ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేయడంతో చెరువును అభివృద్ధి పరిచేందుకు 10 లక్షలు కేటాయించారు. దీంతో చెరువు పూడిక తీత పనులను ఆయన ప్రారంభించారు. ఈ చెరువు అభివృద్ధి జరిగితే దిగువ ఆయకట్టదారులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో భారీ చేరికలు



హుకుంపేట, అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీ కె తాడి పుట్టు గ్రామంలో జనసేన పార్టీ మండల సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న ఆధ్వర్యంలో ఈరోజు జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గ్రామంలోని సుమారు ముప్పై మందికి పైగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి,మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.కార్యక్రంలో ముఖ్య అతిధిగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి, హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క జనసైనికుడు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచాలని. అతి త్వరలో మేనిపెస్టో లోని ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలు గమనించాలని కోరారు. కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, అబద్రత తప్ప అభివృద్ధి అనేదే లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు తీర్చడమే కాకుండ అభివృద్ధి, సంక్షేమం రెండు సమావుజ్జిగా ముందుకు నడుపుతుందని అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శోభ రాంబాబు దొర, బూడిద నాగరాజు, కార్యదర్సులు శరభ ప్రసాద్, డుంబేరి చిరంజీవి, జన్ని సతీష్,పాంగి నరసింగరావు, మజ్జి రామకృష్ణ, బాకూరు కామేశ్వరరాజు, జనసైనికులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 2-4-2025

# సుంకవల్లి ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలో సుంకవల్లి ఫౌండేషన్ సుంకవల్లి వెంకన్న చౌదరి శేష కుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తదశ వార్షిక పురస్కారాలులో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భముగా ఉత్తమ రైతులకు, ప్రతిభ గల విద్యార్థులకు అధికారులకు పురస్కారాలు అందించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, కొవ్వూరు శాసనసభ్యులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులకు విద్యార్థులకు మరియు అధికారులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, మండల తెలుగుదేశం నాయకులు సుంకవల్లి రమేష్, జనసేన మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి,పుసులూరి అనిల్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# లోకేష్ ఆశయం నెరవేరేనా! యువతకు పగ్గాలు దక్కేనా!!!

● సీనియర్లుకు పగ్గాల గండం తప్పదా?? ● యువత చేతికి కీలక పగ్గాలు లభించేనా!!!
● సీనియర్లు యువతకు సహకరిస్తారా!! ● టిడిపిలో యువ రక్తం పరుగులు తీస్తుందా!!! ● ఎం ఎన్ కుమార్

అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అనకాపల్లి జిల్లా పర్యటనలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువతకు పగ్గాలు కట్టబెట్టేందుకు ప్రధానిక రూపొందిస్తున్నట్లు ప్రకటించడంతో యువత గుండెలు కేరింతలు కొడుతుంది. కానీ ఇప్పటివరకు సీనియర్ల చేతిలో ఉన్న పగ్గాలు యువత చేతికి ఇస్తే తమ ఉనికి కోల్పోతాము అనే భావనలో సీనియర్లు కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తుంది. సీనియర్లు బయటకు చెప్పకపోయినా లో లోపల మదన పడుతున్నారని భావన ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. ఈ సంఘటనపై అస్త్రం దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 ఏళ్ళు అయింది. పార్టీలో తొలిలో చేరిన వారిదే ఈ రోజుకీ పెత్తనం. వారు అప్పట్లో పాతికేళ్ళ వారు అయితే ఇపుడు డెబ్బైకి చేరువలో ఉన్నారు. యువత తలచుకుంటే ఎలా ఉంటుందో తెలుసుకున్న యువ నాయకుడు నారా లోకేష్ జమానాలో కొత్త వారికి పెద్ద పీట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే టికెట్ల నుంచి మొదలుపెట్టి మంత్రుల వరకు కొత్త వారికే అధిక ప్రాముఖ్యత ఇవ్వడమే అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.ఇక పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేయడానికి రంగం సిద్ధం అవుతోందనేది సృష్టిమవుతోంది.ఇటీవల లోకేష్ పార్టీ సీనియర్లను గౌరవిస్తుంది... అదే సమయంలో కొత్త వారికి అవకాశాలు ఇస్తుందని ప్రకటించడంతో యువకులు ఆనందంతో ఉండగా సీనియర్లు మాత్రం మనోవేదన బాధపడుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీకి గుండె కాయ లాంటి పొలిట్ బ్యూరో నుంచే ఈ ప్రక్షాళన మొదలవుతుందనే అభిప్రాయాలు అధికంగా వినిపిస్తున్నాయి. పొలిట్ బ్యూరోలో చూస్తే మొత్తం పెద్ద తలకాయలు ఉన్నారు. అంతా సీనియర్ మోస్ట్ లీడర్లు, చంద్రబాబు కాలం నాటి వారే, అటువంటి వారిని సైతం మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ విషయం మీద



సీనియర్ నేతలు ఎవరూ తమ అభిప్రాయం ఏమిటో బయటకు చెప్పలేదు కానీ పార్టీలో అయితే విస్తృతంగా చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లోకేష్ లక్ష్యానికి అనుకూలంగా స్పందించారు.పార్టీలో రెండు పర్యాయాలు ఒకే పదవిలో ఉన్న వారు పై స్థాయికి అయినా వెళ్ళాలి లేదా ఒక టెర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలన్న లోకేష్ ప్రతిపాదనకు ఆయన పూర్తి మద్దతు ప్రకటించిన విషయం తెలిసింది.తాను 2012 నుంచి పొలిట్ బ్యూరో మెంబర్ గా ఉన్నానని తన పదవిని ఈసారి వేరే ఎవరికయినా ఇవ్వవచ్చని బహిరంగంగా ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అయితే ఇతర సీనియర్లు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.టీడీపీకి విధానపరమైన అత్యున్నత వేదిక పొలిట్ బ్యూరో అటువంటి వేదికలో మెంబర్ గా ఉంటే కీలక నిర్ణయాలలో భాగస్వాములు కావచ్చు. అధినాయకత్వం తో నిరంతరం టచ్ లో ఉండొచ్చు, ఒక విధంగా పార్టీలో హవా చలాయించవచ్చు. సీనియర్లు చాలా మంది పొలిట్ బ్యూరో లో అనేక సార్లు నెగ్గుతూ వస్తున్నారు.

అటువంటి పదవులను మారుస్తామంటే ఎంతమంది దీనికి అంగీకరిస్తారన్నది చర్చనీయాంసంగా మారింది. అయితే పార్టీ పాలసీగా ఉంటే అది కచ్చితంగా అమలు చేసి తీరుతారని అంటున్నారు. టీడీపీ మహానాడు మే నెలలో ఉంది. 27 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలో కీలక పదవులు అన్నీ సీనియర్ల నుంచి జూనియర్లకు వెళ్ళేలా ఒక పూర్తి స్థాయి కసరత్తు అయితే సాగుతోందని అంటున్నారు. టీడీపీ పార్టీ ఏర్పడ్డాక ఇంతటి భారీ రాజకీయ పరిణామం అయితే చోటు చేసుకోలేదని, ఈ మార్పు జరిగితే ఎలా ఉంటుందా అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది. నియోజకవర్గాల్లో, పార్లమెంట్ నియోజకవర్గాల్లో గతంలో కొన్ని పదవులను యువనేతలకు అప్పగించడంతో అప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన సీనియర్లు తటస్థంగా ఉంటూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఆయా గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సహకరించకపోవడం వంటి సంఘటనలు అధికంగా చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల పార్టీలో కొనసాగి పదవులు చేపట్టి ప్రస్తుతం తప్పుకొని ఉన్న సీనియర్లు పార్టీ చేపట్టే జిల్లాస్థాయి నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలకు మొక్కుబడిగా వచ్చి వెళ్తున్నారే కానీ మనస్ఫూర్తిగా రావడం లేదని అభిప్రాయాలు లేకపోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కార్యక్రమాలకు పరుగులు తీస్తుంటే వారికి అడ్డుకట్ట వేసేందుకు వారిని ఎదగకుండా చేసేందుకు కొంతమంది సీనియర్లు ప్రయత్నించిన సంఘటనలు లేకపోలేదు. తాము చెబితే పరుగులు తీసిన యువత పదవుల చేపడితే ఎలా ఉంటుందా అన్న ధోరణిలో లోలోపల మదన పడుతున్న నేతలు లేకపోలేదు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు లోకేష్ లక్ష్యం నెరవేరేందుకు సీనియర్లు సహకరిస్తారా లేక ఇబ్బంది పెడతారా అన్నది వేచి చూడాల్సిందే.

## బాలిక హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష

### చోడవరం కోర్టు చరిత్రలో మొట్టమొదటి ఉరిశిక్ష !



చోడవరం అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య కేసు నిందితుడికి చోడవరం న్యాయస్థానం ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. దేవరాపల్లికి చెందిన వేపాడ మురుగన్, ధనలక్ష్మి దంపతుల కుమార్తె దివ్య (6) చోడవరం ఉషోదయ పాఠశాలలో యూకేజీ చదువుతోంది. అదే గ్రామానికి చెందిన గుణశేఖర్(31) కు మురుగన్ కుటుంబీకులకు కుటుంబ కలహాలు ఈ నేపథ్యంలో 2015లో గుణశేఖర్ బాలికను దేవరపల్లి బిల్లల మెట్ట వద్దకు తీసుకువేళ్లి బాలికను బీర్ బాటిల్తో గొంతుకోసి అతి కిరాతకంగా హత్య చేశాడు. దీనిపై దేవరపల్లి పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించారు. చోడవరం ఏపీపీ వెంకట్రావు తన వాగ్దాటితో విచారణలో హత్యను నిరూపించడంతో ,నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అతడికి ఉరిశిక్ష విధించారు. చోడవరం కోర్టు చరిత్రలో మొట్టమొదటి ఉరిశిక్ష కావడంతో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఇటువంటి శిక్షలు పడుతుంటే నేరం చేసే వారికి భయం పుడుతుందని ఈ ప్రాంతీయులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి, ఏపీపీ వెంకటరావుకు, ఈ ప్రాంతంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఘనంగా మరిడిమాంబ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని మారేపల్లి గ్రామంలో మంగళవారం మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు గ్రామ ప్రజలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు ,రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి అవుగడ్డ అప్పలనాయుడు మాస్టర్ ,వెంకటరాజపురం గ్రామ మాజీ సర్పంచ్ దాసరి రాజు నాయుడు ,మారేపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, ఈర్లే రాము గారు, ఈర్లే అప్పలనాయుడు,ఈర్లే అప్పారావు,ఈర్లే చిన్నం నాయుడు , కిల్లి దేముడుబాబు, అవుగడ్డ సింహచలం నాయుడు (స్టీల్ ప్లాంట్ ),భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ గ్రామంలో ప్రభుత్వ ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చోడవరం అస్త్రం ప్రతినిధి : మండలం లోని గాంధీ గ్రామంలో మంగళవారం స్టానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతులు మీదుగా ప్రభుత్వ ఫించన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులను నేరుగా కలుసుకుని ఎమ్మెల్యే ఫించను నగదును అందజేసి వారి కష్ట సుఖాలను ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎం.పి.డి.ఓ. పి. ఆంజనేయులు, ఎం.పి.పి. గాడి కాసమ్మ, మాజీ సర్పంచ్ డి.కె. శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ సేవారత్న అవార్డు అందుకున్న కాటపల్లి

### అప్పారావుకి అభినందనలు వెల్లువ

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన దళిత ఉద్యమ నాయకుడు కాటపల్లి అప్పారావు రాష్ట్రస్థాయి అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్నారు . గత 30 ఏళ్లుగా అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా పనిచేసి, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, రాజ్యాంగ పరిరక్షణ కోసం పనిచేస్తూ, ఉద్యమ నేతగా, జర్నలిస్టుగా, ప్రజా గాయకుడిగా విశేష సేవలు అందించినందుకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉగాది రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కారాలు మహోత్సవం ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపేటలో నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పలువురికి అంబేద్కర్ సేవారత్న అవార్డును ప్రకటించారు. అందులో భాగంగా ఈ అవార్డును రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉగాది పురస్కారం అందించారు. కాటపల్లికి అవార్డు రావడం పట్ల అంబేద్కర్ సంఘాలు, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, పాత్రికేయులు, పలువురు అభినందనలు తెలిపారు .

## భక్తి శ్రద్ధలతో సామూహిక లక్ష్మి గణపతి హోమం



చోడవరం అస్త్రం ప్రతినిధి : రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో చైత్ర శుద్ధ చవితి సందర్భంగా మంగళవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖులు, భక్తులు చే సామూహికంగా లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. చైత్ర మాసం, వసంత నవరాత్రులు సందర్భంగా సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ వేద పండితులు ధవళ ప్రసాద్, స్వయంభు శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విగ్నేష్, మహేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 2-4-2025

## పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామంలో మంగళవారం సర్పంచ్ మా కాడ బాలరాజు, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, బిజెపి నాయకుడు మేడిబోయిన చక్రరావు, చేతుల మీదుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ కొయ్యూరు మండలంలో 21 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తున్నట్టు ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 33 వేల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు .ఈకార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు,జీలకర్ర శ్రీను. నేమాని సత్యనారాయణ. వంజరి సన్యాసిరావు పంచాయతీ కార్యదర్శి నాయుడు వీఆర్పీ ధమంతి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.



# నూతన ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనులు ప్రారంభం





కే కోటపాడు, అస్త్రం ప్రతినిధి: కే కోటపాడు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా , నూతన ఆర్థిక సంవత్సరం 2025 -26 ప్రారంభం తరుణం లో పనులను ప్రారంభించడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, మండల ప్రత్యేక అధికారిని ఆర్. పూర్ణిమ దేవి అన్నారు. మంగళవారం మండలంలోని వారాడ గ్రామ పంచాయతీ నందు పంట కాలువల పనిని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. పూర్ణిమా దేవి పంట కాలువల పనిని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ 100 రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు కనీస వేతనం 307 రూపాయలు వచ్చేటట్టు పనిచేయాలని చెప్పారు . ఫారం పాండుల ఉపయోగమును వివరించి , అత్యధికంగా ఫారం పాండులను గుర్తించి , పని చేయాలని సూచించారు . ఈ కార్యక్రమములో ఎంపీడీవో సాంబ శివరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు , ఈసీ జె. కుమార్ , టి ఏ లు, ఎఫ్ ఎ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు .



## గ్రామంలో పరిశుభ్రత పాటించాలి

### గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

అనకాపల్లి /పరవాడ అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలంటే పరిశుభ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పి. ఎస్. తెలిపారు. మంగళవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఇంటింటి కి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని, కాలువలలో చెత్తను వేయవద్దని, ఇంటిలో చెత్తను వేరుచేసి తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయ తీ సిబ్బందికి అందించాలని, పొడి చెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శాచి దేవి, పరవాడ మండలం ఎంపీడీఓ. కె ధర్మారావు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జి పంచాకర్ల ప్రసాద్, పరవాడ మండలం టి డి పి అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల నీటి తొట్టెలను సద్వినియోగపర్చుకోవాలి




ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : పశువుల నీటి తొట్టెలను ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని సృజన కోట సర్పంచ్ వెంగడ రమేష్ సూచించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పశు వుల నీటీతొట్టె నిర్మాణం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని అదే విధంగా ముంచంగిపుట్టు మండలంలో సుజనుకోట గ్రామపంచాయతీ నర్సిపుట్టు గ్రామంలో నిర్మించిన నీటి తొట్టెలను ఎంపీపీ, సర్పంచ్ చేతుల మీదగా ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఉపాధి సిబ్బంది & పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. పశువులకు నీటి కొరత లేకుండా చేయడం కోసం %ఢ% పశువులు దాహం తీర్చడం కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు & గ్రామ ప్రజలు కు అవగాహన కల్పించారు. ఈ అవకాశన్నీ అన్నీ గ్రామాల్లో ఉపయోగించూకోవాలని వార సూచించారు.






# పదవి విరమణ చేసిన సైనికునికి ఘనస్వాగతం

### భాజా భజన్ త్రీ లు మందు గుండుతో ఊరేగింపు

చీడికాడ అస్త్రం ప్రతినిధి: సైనికునిగా 24 ఏళ్లపాటు దేశ శివారులలో రక్షణగా నిలచి పదవీ విరమణ చేసిన ఈశ్వర ప్రసాదుకు ఆయన కుటుంబీకులు, గ్రామస్తులు, దేశ జెండాలు చేతబట్టి, వీర తిలకం దిద్దుతూ మాడుగుల నుండి స్వగ్రామానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కొత్త లింగ భూపాలపట్నం గ్రామానికి చెందిన వబ్బల రెడ్డి రాము నాయుడు, రమణమ్మ దంపతుల కుమారుడు ఈశ్వర ప్రసాద్ తన 19వ ఏట ఆర్మీలో చేరి వివిధ ప్రదేశాలలో 24 ఏళ్లపాటు నిర్విరామంగా సేవలందించారు.మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని 'బటెండ"జిల్లా నుండి పదవీ విరమణ చేసిన ఆయనకు కుటుంబీకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికి మేళ తాళాల తోను, బాణాసంచాతోను, ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బంధువులు, కుటుంబీకులు, స్నేహితులు ,అభిమానులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లతో అత్యవసర సమావేశం

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండల సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు, కిలగాడ ఆరోగ్య కేంద్రం ఆశావర్కర్లతొ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిహెచ్ డబ్ల్యు లను ఆశావర్కర్ గ మార్చలని, ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఒప్పందం జీవోను వెంటనే విడుదల చేయాలని ఆశాలతో సమాన వేతనం ఇవ్వాలని,కనీసం వేతనం 26000,వేలు ఆరోగ్యంగా నికిబడ్జెట్ నిధులు పెంచాలని ఆరోగ్య చట్టం చేయాలని ఈనెల 11 సిహెచ్ డబ్ల్యు ల సమస్యల పై, అల్లూరి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల నాయకులు, కె త్రినాధ్ మాట్లాడుతూ ఆశా సిహెచ్ డబ్బల్యూ సమస్యలపై కూటమి సర్కార్ ఎన్నికలో ఇచ్చిన మాట గాలికి వదిలేసాయని ప్రతి కార్మికుల సమస్య పై సిఐటియు అండదండలు ఉంటాయని, పోరాటం చేస్తే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సిహెచ్ డబ్ల్యూలు పాల్గొన్నారు.






## తైక్వాండో క్రీడాకారులను అభినందిస్తూన్న భీమిలి ఎమ్మెల్యే గంటా

చోడవరం అస్త్రం ప్రతినిధి : జాతీయ టైక్వాండో క్రీడాకారులను మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు అభినందించారు. గత నెల 31 న విశాఖ లోని గంటా కార్యాలయంలో ఆయనను తైక్వాండో క్రీడాకారులు కలిసారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం జనవరి లో ఓపెన్ నేషనల్ తైక్వాండో పోటి లో 3 బంగారు,3 రజత, 2 కాంస్య పతకాలు చోడవరం శిక్షణ కేంద్రం గా ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఈ పతకాలు సాధించారు.కొల్లిపార తన్విత్ ఉదయ్ 2 బంగారు,2 రజత పతకాలుగండి కారుణ్య సందీప్ బంగారు,రజతం,2 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించినవిద్యార్థులను మాజీమంత్రి,భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తనయుడు గంటా రవి తేజ లుఅభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ, సీనియర్ కోచ్ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ కె ప్రదీప్ కుమార్, కోచ్ గండి శేఖర్ బాబు లు పాల్గొన్నారు.

## జన్మన్ గృహాలు గ్రౌండింగ్ వేగవంతం చేయండి

### అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు



అనంతగిరి,అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చేడుతున్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని బి జే పి అరకు నియోజకవర్గం కన్వీనర్ శెట్టి రాజు ఇంజనీర్లను, అధికారులను హెచ్చరించారు.అనంతగిరి మండలం లోని పీఎం జన్‌మన్ కింద నిర్మించిన గృహాలను మంగళవారం ఆయన పరిశీలించారు. 907 గృహాలకు 545 గృహాలు మాత్రమే పనులు ప్రారంభం కావడంపై ఆరా తీశారు. మిగిలిన గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అలాగే అల్లూరి జిల్లా 11 మండల్లాల్లో మొత్తం 31343 గృహాలకు17242 గ్రౌండింగ్ చేసి 55% మాత్రమే అవ్వడం పై కలెక్టర్ స్పందించి త్వరగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గృహ నిర్మాణాల వల్ల వలసలు వెళ్లకుండా గ్రామంలోనే పనులు లభిస్తాయని.. కూలీలకు, మేస్త్రీలకు ఇదొక సదవకాశమని వివరించారు. కార్యక్రమం లో బి జే పి అనంతగిరి మండలం అధ్యక్షులు సోమరాజు కార్యవర్గ సభ్యులు పాల్గున్నారు.

# శబరిమల అయ్యప్పను దర్శించుకున్న మోహన్‌లాల్



భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లెట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ . మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది.





# మోహన్ బాబు గ్లింప్స్ మాములుగా లేదు!

టాలీవుడ్ సినిమా స్థాయి పెరగడంతో అన్ని భారీ బడ్జెట్ చిత్రాలే రూపొందుతున్నాయి. వాటిలో కన్నప్ప చిత్రం కూడా ఒకటి. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. ఇందులో ప్రభాస్ మరియు అక్షయ్ కుమార్, మోహన్లాల్ వంటి స్టార్స్ ముఖ్యపాత్రలు పోషిస్తుండడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. సినిమా నుండి . తొలుత వచ్చిన టీజర్ పై ట్రోల్స్ రాగా, ఇటీవల రిలీజ్ అయిన టీజర్ మరియు పాటలతో ఈ ట్రోలింగ్ ఆగిపోయింది. ఏప్రిల్ 25న రిలీజ్ కానుండడంతో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఈ క్రమంలోనే నేడు మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు. సినిమా నుంచి మోహన్ బాబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు మహాదేవ శాస్త్రి పాత్రలో నటిస్తున్నట్టు అర్థమైంది. గ్లింప్స్‌లో 'ధమ ధమ ధమ ధమ విస్ఫులింగ.. ధిమి ధిమి ధిమి ధిమి ఆత్మలింగ' అంటూ సాగే లిరికల్ సాంగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అందులో మోహన్ బాబు మహాదేవ శాస్త్రిగా పవర్ ఫుల్ లుక్కులో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ గ్లింప్స్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వీడియోపై మీరు ఓ లుక్కేయండి. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోన్న 'కన్నప్ప' సినిమా ని సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో రూపొందిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్, భారీ సెట్లతో సినిమాను ప్రేక్షకులకు మంచి అనుభూతి అందించేలా రూపొందిస్తున్నారు.. ఆధ్యాత్మికత, భక్తి, సాహసం కలబోసిన ఈ కథ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

# చేయనని చెప్పనుకానీ.. అలా అయితే చేస్తా..

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



# నెట్‌ఫ్లిక్స్ పై దుమ్మెత్తిపోసిన అనురాగ్ కశ్యప్

బాలీవుడ్ దర్శకులంతా తాజాగా ఓటీటీలపై పడ్డట్లు తెలుస్తుంది. దిగ్గజ దర్శకుడు శేఖర్ కపూర్ అమెజాన్ ప్రైమ్ వీడియోపై విమర్శలు కురిపించిన ఘటన మరవకముందే తాజాగా మరో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఇండియాపై దుమ్మెత్తిపోశాడు. దర్శకుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ.. బ్రిటిష్ క్రైమ్ డ్రామా సిరీస్ 'అడోలసెన్స్'పై ప్రశంసలు కురిపించాడు. నెట్‌ఫ్లిక్స్ వరల్డ్ ఇలాంటి సిరీస్‌ను తెరకెక్కించినందుకు గర్వంగా ఉందని ఆయన ప్రశంసించారు. ఈ సిరీస్ చూస్తున్నంతా సేపు చాలా అసూయపడ్డాను. ఇలాంటి కథలు మనదగ్గర ఎందుకు రావడం లేదని అవేదన వ్యక్తి చేసినట్లు అనురాగ్ తెలిపాడు. ఈ సిరీస్‌లో నటించిన బాల నటుడు ఓవెన్ కూపర్, స్టీఫెన్ గ్రాహం నటన హ్యాట్సాఫ్. అయితే చెత్త ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ ఇండియా ఇలాంటి కంటెంట్ తీసుకురావడం, ప్రయోగాలు చేయడం మానేసిందిని తెలిపాడు. నెట్‌ఫ్లిక్స్ ఇండియా విధానాలు నీతిరహితంగా, అనైతికంగా ఉన్నట్లు ఆరోపించారు. సాక్రేడ్ గేమ్స్ వెబ్ సిరీస్ తర్వాత నేను నెట్‌ఫ్లిక్స్‌తో రెండుసార్లు పనిచేశాను. కానీ అప్పుడు ఉన్నంత క్రియేటివిటీ, కొత్తదనం ఇప్పుడు లోపించింది. భారత్‌లో అడోలసెన్స్ లాంటి సిరీస్‌లను ఆమోదించరు. ఒకవేళ ఆమోదించిన దానిని 90 నిమిషాల సినిమా చేసేస్తారు అంటూ అనురాగ్ చెప్పుకోచ్చాడు.

# పార్లమెంట్‌కి చరణ్

ఏంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళుతున్నారా, ఇది నిజమా అని మీలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి కదా. రియల్ లైఫ్‌లో కాదు కాని రీల్ లైఫ్‌లో పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నాడట రామ్ చరణ్. త్వరలో సినిమా షూటింగ్ కోసం యూనిట్ సభ్యులు ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలుస్తుంది. కథలో భాగంగా కొన్ని కీలక సన్నివేశాలను ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో చిత్రీకరించాల్సి ఉందట. అంతే కాకుండా జామా మసీదు పరిసర ప్రాంతాల్లోనూ సినిమా షూటింగ్ నిర్వహించేందుకు బుచ్చిబాబు ప్లాన్ చేయడంతో నిర్మాతలు పర్మీషన్స్ కూడా తీసుకున్నారని సమాచారం. త్వరలోనే చరణ్‌తో పాటు కీలక నటీనటులు, సాంకేతిక నిపుణుల బృందం ఢిల్లీ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొన్నటి వరకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో, శివారు ప్రాంతంలో షూటింగ్ జరుపుకుంది. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ వివిధ ఆటలు ఆడతాడని సమాచారం. సాధారణంగా స్పోర్ట్స్ డ్రామా అంటే ఒకే ఆట నేపథ్యంలో ఉంటుంది. కాని ఈ చిత్రంలో రామ్ చరణ్ పలు ఆటలు ఆడతాడట. ఆట కూలీ పాత్రలో రామ్ చరణ్ కనిపించబోతున్నారని వార్తలు వస్తుండగా, దీనిపై క్లారిటీ రావలసి ఉంది. ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడని వైవిధ్యభరిత కాన్సెప్ట్‌తో ఈ సినిమాని రూపొందించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమా టీజర్‌ని రామ్ చరణ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో సినిమా టైటిల్‌ను రివీల్ చేసే అవకాశం కూడా కనిపిస్తుంది. ఇదే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏ ఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది.






# ఐపీఎల్ ఆరంభ వేడుకలు.. బాలీవుడ్ స్టార్స్ ప్రత్యేక ప్రదర్శన!

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18 సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈ నెల 22న మెగా టోర్నీ షురూ కానున్నది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇక ఈ ఈవెంట్‌లో పలువురు స్టార్ సెలబ్రిటీలు సందడి చేయనున్నట్లు తెలిసింది. ఆరంభ వేడుకల్లో అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పంజాబ్ స్టార్ ర్యాపర్ కరన్ ఔజ్లా ప్రత్యేక షో చేయనున్నట్లు తెలిసింది. అంతేకాదు, బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీలు సల్మాన్ ఖాన్, వరుణ్ ధావన్, కత్రినా కైఫ్, విక్కీ కౌషల్, త్రిప్తి దిమ్రి, మాధురీ దీక్షిత్, జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటాని తదితర స్టార్స్ పాల్గొననున్నారు. ఆరంభ వేడుకల్లో వీరు ప్రత్యేక ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. స్టార్ ప్రదర్శనలతో పాటు, అనేక ఇతర కార్యక్రమాలు కూడా అట్టహాసంగా నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. మార్చి 22న ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. వరకు ఈ సీజన్ అలరించనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజుల పాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు ముంబై, చెన్నై జట్లు అత్యధికంగా చెరో ఐదు సార్లు విజేతలుగా నిలవగా, వాటి తరువాత మూడు సార్లు కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ట్రోఫీని అందుకుంది. ఇక పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ వంటి జట్లుకు ఐపీఎల్ ట్రోఫీ చేతికొచ్చినట్టే వచ్చి చేజారితపోతుంది. ఈ సారైన వారు ట్రోఫీని అందుకుంటారా అనేది చూడాలి.